Cell: 93953 85229
86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TC
TAGARAM CONSTRUCTIONS
DREAM TO REALITY
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 150 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 05 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-



# నవంబర్ 8న పాదయాత్ర చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి..

- రాష్ట్ర ప్రజలకు మూసీ పరిస్థితిని వివరించేందుకు రేవంత్ నడుం బిగించనున్నారు.
- ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడవనున్నారు.
- మరోవైపు ముఖ్యమంత్రి పలువురు మంత్రులను సియోల్ పర్యటనకు పంపారు.

**శాసనసభ / హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.నవంబర్8న పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు.రాష్ట్ర ప్రజలకు మూసీ పరిస్థితిని వివరించేందుకు రేవంత్ నడుం బిగించనున్నారు.వలిగొండ నుంచి బీబీనగర్ వరకు అంటే ఆరు కిలోమీటర్ల మేర మూసీ వెంట నడవనున్నారు. నదిలోని కాలుష్యాన్ని ప్రజలకు వివరించనున్నారు. మూసీని ప్రక్షాళన చేయాలని సీఎం టార్గెట్ గా పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న వారిని ఖాళీ చేయించారు.వారికి డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి పలువురు మంత్రులను సియోల్ పర్యటనకు పంపారు. అక్కడ నగరంలో మధ్యలోంచి వెళ్తోన్న నది ఎలా ప్రక్షాళన చేశారో చూసి రావాలని వారిని పంపారు. సియోల్ వెళ్లిన బృందంలో మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ నగర్ మేయర్ విజయలక్ష్మి ఉన్నారు. వీరంతా అక్కడ నదిని పరిశీలించి వచ్చారు. ప్రభుత్వం మొదటి దశలో భాగంగా మూసీని 21 కిలోమీటర్ల మేర ప్రక్షాళన చేయాలని భావిస్తుంది.మూసీ ప్రక్షాళన పట్ల పలువురు వ్యతిరేకత వ్యక్తం చేసినప్పటికీ హైదరాబాద్ భవిష్యత్ కోసం ముందుకెళ్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఒకప్పుడు మూసీ నది చాలా బాగుండేదని గుర్తు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. వికారాబాద్ లోని అనంతగిరి గుట్టల్లో పుట్టిన మూసీ.. వడి వడిగా అడుగులు వేస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో కృష్ణానదిలో కలుస్తోంది. అయితే హైదరాబాద్ లో మూసీ నదిలో మురికి నీరు, పరిశ్రమల వ్యర్థాలు కలిపోయాయి. స్వచ్ఛమైన నీటితో ప్రవహించే నది ఇప్పుడు కాలకూట విషంతో ప్రవహిస్తోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూసీ నదితో పండుతున్న పంటల్లో విషం ఉంటుంది. అందుకే నదిని ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ప్రతిపక్షాలు గవర్నమెంట్ ను టార్గెట్ చేస్తున్నాయి. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయాలని నిర్ణయం తీసుకున్నారు. నవంబర్ 8న రేవంత్ తన పుట్టిన రోజును పురస్కరించుకుని పాదయాత్ర చేయనున్నారు. ఆ రోజు కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు.

## మూసీ ప్రక్షాళనను అడ్డుకొని బద్నాం చేయాలనుకుంటున్నారు



- చిన్న చిన్న కారణాలతో అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శ
- ప్రక్షాళన అగిపోతే రాజకీయాలో కొనసాగడం వృథా అని వ్యాఖ్య
- మూసీ పరీవాహక ప్రాంత ప్రజల్ని బీఆర్ఎస్ పట్టించుకోలేదని ఆరోపణ

**శాసనసభ / హైదరాబాద్ :** నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని దాదాపు కోటిన్నర మంది జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన మూసీ ప్రక్షాళనను అన్యాయంగా అడ్డుకొని తమను బద్నాం చేయాలని చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విపక్షాలపై మండిపడ్డారు.

## మాజీ సర్పంచ్‌ల బకాయిలపై ప్రకటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

- సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న మంత్రి
- వారి బకాయిలకు ప్రభుత్వమే గ్యారెంటీ అని హామీ
- మార్చి లోపు బకాయిలు చెల్లిస్తామన్న మంత్రి



**శాసనసభ / హైదరాబాద్ :** మాజీ సర్పంచ్‌ల బకాయిలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి బకాయిలకు ప్రభుత్వమే గ్యారెంటీ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

మిగతా »»2లో

## సాంకేతికతతో అన్నదాతల సాగు ఖర్చులు తగ్గించాలి..



**అమరావతి / శాసనసభ :** రైతును నిలబెట్టి, సాగును మరింత ప్రోత్సహించేందుకు అవసరమైనన్ని నూతన విధానాలను రాష్ట్రంలో వ్యవసాయ శాఖ అమలు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

మిగతా »»2లో

## చైనా ఆట ముగిసింది?.. తయారీ రంగంలో దూసుకుపోతున్న భారత్



**ఢిల్లీ / శాసనసభ :** తయారీ రంగంలో గొప్పగా చెప్పుకునే చైనా ఇప్పుడు ఇందులో చాలా వెనుకబడిపోయింది. ఒకవైపు చైనా ఆర్థిక వృద్ధి చాలా నెమ్మదిగా ఉండగా..భారత్‌కు శుభవార్త అందింది. హెచ్‌ఎస్‌డీసీ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. భారత్ యొక్క తయారీ రంగం అక్టోబర్‌లో విస్తరించింది. ఈ విషయంలో భారత్ చైనాను అధికమించిందని నివేదిక తెలిపింది. ఈ పెరుగుదలకు కారణం విదేశాల్లో భారత్ వస్తువులకు డిమాండ్ పెరిగింది. భారతదేశం ప్రపంచంలోని అనేక దేశాల నుంచి కొత్త ఆర్డర్‌లను అందుకోవడమే కాకుండా అమ్మకాలు కూడా పెరిగాయి.

## టెర్రరిస్టుల్లా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడమేంటి?

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై హరీశ్‌రావు ఆగ్రహం**



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేసి నిర్బంధించడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్‌లు ఛలో హైదరాబాద్‌కు పిలుపునిస్తే..వారిని ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. అర్ధరాత్రి పూట దొంగలు, టెర్రరిస్టులను అరెస్టు చేసినట్లు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.

మిగతా »»2లో

## సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా



**శాసనసభ / హైదరాబాద్ :** పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని నిలదీశారు. సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ప్రశ్నించారు.

మిగతా »»2లో

## మా నోటికాడి పళ్లెం లాక్కోవొద్దు..

**కాంగ్రెస్‌పై జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



మిగతా »»2లో

## గాజా యుద్ధాన్ని ముగిస్తా: మిషిగాన్‌లో హారిస్ హామీ..!



**ఢిల్లీ / శాసనసభ :** తనను వ్యతిరేకించేవారిని శత్రువుగా చూడనని అమెరికా డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ అన్నారు. ఆదివారం ఆమె మిషిగాన్‌లోని ఈస్ట్‌లాన్సింగ్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.”తోటి అమెరికన్లను శత్రువులుగా చూడనటువంటి నూతన స్థితి ప్రారంభానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 05 నవంబర్ - 2024

# అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో మంత్రి సీతక్క భేటీ




శాసనసభ / హైదరాబాద్ : సచివాలయంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క భేటీ అయ్యారు. అంగన్వాడి సిబ్బందికి ఇచ్చే చీరల ఎంపిక కోసం అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల అభిప్రాయాలను మంత్రి సీతక్క తెలుసుకుంటున్నారు.గతంతో పోలిస్తే నాణ్యమైన చీరలు ఇవ్వాలని మంత్రికి అంగన్వాడి టీచర్లు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే.. పలు రకాల డిజైన్ చీరలను చూయించి నచ్చిన చీరను ఎంపిక చేసుకోవాలని అంగన్వాడి టీచర్లను సీతక్క కోరారు. డిజైన్, రంగుల్లో మార్పులు చేయాలని అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు సూచించినట్లు తెలుస్తోంది. వారి సూచనలకు అనుగుణంగా మార్పులు చేసి త్వరలో చీరలు పంపిణీ చేస్తామని సీతక్క చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అమ్మలాగా చిన్నారుల భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న అంగన్వాడి టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు. మీ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే చీరలు ఇవ్వాలని నిర్ణయించామని, మంచి నాణ్యమైన చీరలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు.ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ అంగన్వాడి సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తామన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలు ఆలస్యం అవుతుందని, ఈరోజు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతో చర్చించామన్నారు మంత్రి సీతక్క. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆమె వెల్లడించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది రోజుల్లో జీవో వస్తుందని, అంగన్వాడి సమస్యలను ప్రయారిటీ గా పరిష్కరిస్తున్నామన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు భవనాలు నిర్మిస్తామని, అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు మంత్రి సీతక్క. మహిళలు స్వేచ్ఛగా పనులకు వెళ్లిందుకే క్రష్ లు సహాయపడతాయని, క్రష్ లతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. క్రష్ లతో అంగన్వాడి సిబ్బందికి ఇబ్బందులు లేవని, అంగన్వాడీలకు అనుబంధంగా క్రష్ లను కొనసాగిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడి సిబ్బంది అంతా చిత్తశుద్ధితో పనిచేయండన్నారు. మంత్రి హామీతో క్రష్ లను స్వాగతిస్తున్నామని అంగన్వాడీ టీచర్లు వెల్లడించారు.

( మొదటి పేజీ తరువాయి )

# గాజా యుద్ధాన్ని ముగిస్తా: మిషిగాన్‌లో హారిస్ హామీ..!

ఎవరిని పడదోయాలో తెలిసిన వ్యక్తిగా కాకుండా..ఎవరిని పైకి తీసుకురావాలో తెలిసిన వ్యక్తిని అధ్యక్షుడిగా చేసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. పదేళ్లుగా విచ్ఛిన్న రాజకీయాల పేజీని తిప్పేయండి. నన్ను విభేదించేవారిని శత్రువుగా చూడను. వాస్తవానికి.. నేను వారికి కచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తాను. బలమైన నాయకులు అదే చేస్తారు. ఈ రెండ్రోజుల్లో మన జీవితంలో ఎంతో కీలకమైన ఎన్నికలు జరుగుతున్నాయి." అని పేర్కొన్నారు.తాను అధ్యక్షురాలు అయితే గాజాలో యుద్ధాన్ని ముగించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హారిస్ ప్రకటించారు. అదే సమయంలో ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. గతంలో డెమోక్రటిక్ పార్టీ ప్రచార సమయంలో పాలస్తీనా మద్దతుదారుల నుంచి ఇక్కడ తీవ్ర వ్యతిరేకత రావడంతో హారిస్ ఈసారి వారిని బుజ్జగించేందుకు యత్నించారు. "గాజాలో ఈ ఏడాది అత్యంత కఠిన పరిస్థితులు నెలకొన్నాయి. నేను అధ్యక్షురాలిని అయితే యుద్ధాన్ని ముగించడానికి అవసరమైన ప్రతీది చేస్తాను. అదే సమయంలో బందీలను క్షేమంగా ఇళ్లకు చేరుస్తాను. ఇజ్రాయెల్-లెబనాన్‌ల మధ్య దౌత్య పరిష్కారం కోసం పనిచేస్తాను" అని పేర్కొన్నారు.స్వింగ్ స్టేట్‌గా పేరున్న మిషిగాన్‌ను తన చివరి ప్రచారాల్లో ఓ వేదికగా హారిస్ ఎన్నుకొన్నారు. అక్కడి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆమె కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యారు. ఈ రాష్ట్రాన్ని దక్కించుకొంటే హారిస్ ఎన్నిక సులువు అవుతుందని డెమోక్రాట్లు భావిస్తున్నారు. ఇక సోమవారం చిట్టచివరగా పెన్సిల్వేనియా రాష్ట్రంలో ఆమె ప్రచారం చేయనున్నారు.

# చైనా ఆట ముగిసింది?.. తయారీ రంగంలో దూసుకుపోతున్న భారత్

దీంతో అక్టోబర్‌లో ఉద్యోగాల సంఖ్య కూడా పెరిగింది. అక్టోబర్‌లో భారతదేశం ఆసియా, యూరప్, లాటిన్ అమెరికా, అమెరికా నుంచి మరిన్ని ఆర్డర్‌లను పొందింది. దీని కారణంగా తయారీ రంగం విజృంభించింది.భారత్ పురోగతి? అక్టోబర్‌లో ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 57.5 పాయింట్లకు పెరిగింది. ఇది సెప్టెంబర్‌లో 56.5 పాయింట్లు గా ఉండేది. పెరుగుతున్న పీఎమ్ఐ ఆపరేటింగ్ పరిస్థితులు గణనీయంగా మెరుగుపడుతున్నాయని హెచ్‌ఎస్‌డీసీ నివేదిక స్పష్టం చేస్తోంది. మరోవైపు చైనా పీఎంఐ 50.30 పాయింట్లుగా ఉంది. అయితే.. అక్టోబర్‌లో చైనా పీఎమ్ఐలో కొంత పెరుగుదల కనిపించింది. కానీ టోటల్ పాయింట్లలో భారత్ కంటే వెనుకబడి ఉంది.భారతదేశంలో తయారయ్యే వస్తువులకు డిమాండ్ ..ఇటీవలి కాలంలో భారతదేశంలో తయారైన వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరిగింది. చాలా విదేశీ కంపెనీలు భారీ సంఖ్యలో ఆర్డర్లను బుక్ చేసుకున్నాయి. ప్రస్తుత దశలో ఆర్డర్‌ల సంఖ్య గత 20 ఏళ్లలో వచ్చిన ఆర్డర్‌ల సగటు సంఖ్యను మించిపోయింది. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, విజయవంతమైన మార్కెటింగ్ వస్తువుల అమ్మకాలను పెంచడంలో సహాయపడిందని నివేదిక పేర్కొంది.ఉద్యోగుల సంఖ్య పెరుగుదల..డిమాండ్ పెరగడంతో ఉద్యోగుల సంఖ్య కూడా పెరిగింది. అంటే ఉపాధి అవకాశాలు పెరిగాయి. తాజా డేటా ప్రకారం.. తయారీదారులు అక్టోబర్‌లో అదనపు ఉద్యోగులను నియమించుకున్నారు. ఈ సంఖ్య సెప్టెంబరులో కొత్తగా తీసుకున్న ఉద్యోగుల కంటే ఎక్కువ. అక్టోబర్ డేటా సేకరణ దాదాపు 20 ఏళ్లలో అత్యధికం. భవిష్యత్ ఉత్పత్తి వాల్యూమ్‌ల గురించి భారతీయ తయారీదారులు మరింత ఆశాజనకంగా మారారని హెచ్‌ఎస్‌బీసీ నివేదిక పేర్కొంది.

# టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో వాస్తవం లేదు



శాసనసభ / హైదరాబాద్ : టీజీఎస్ఆర్టీసీ బస్సు టికెట్ ధరలను పెంచిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ పేర్కొంది. రెగ్యులర్ సర్వీస్‌లకు సాధారణ చార్జీలే అమల్లో ఉన్నాయని, దీపావళి తిరుగు ప్రయాణ రద్దీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం చార్జీలను సంస్థ సవరించిందని టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది.ప్రధాన పండుగులు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఆ బస్సులు ఖాళీగా వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. గత 21 ఏళ్లుగా అనవాయితీగా వస్తోన్న ప్రక్రియ ఇది. దీపావళి పండుగ సమయంలో రెగ్యులర్ సర్వీసుల ద్వారానే ప్రయాణికులను సొంతూళ్లకు చేర్చడం జరిగింది. కానీ తిరుగు ప్రయాణంలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కి రద్దీ ఎక్కువగా ఉంది.ఈ నేపథ్యంలో ఆది, సోమవారం నాడు రద్దీకి అనుగుణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఆదివారం నాడు కరీంనగర్ రీజియన్ నుంచి 127, రంగారెడ్డి నుంచి 105, వరంగల్ నుంచి 66, ఆదిలాబాద్ నుంచి 16 మొత్తంగా 360 ప్రత్యేక బస్సులను హైదరాబాద్‌కు సంస్థ నడిపింది. సోమవారం సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలనుంచి మరో 147 సర్వీసులను ఏర్పాటు చేసింది. ఈ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీలను సవరించడం జరిగింది. ఈ బస్సులు మినహా మిగతా బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉన్నాయి. స్పెషల్ సర్వీసుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం టికెట్ ధరలను సవరించడం జరుగుతుందని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం మరోసారి స్పష్టం చేస్తుంది. సాధారణ రోజుల్లో యథావిధిగా సాధారణ టికెట్ ధరలే ఉంటాయి. స్పెషల్ సర్వీసులకు టికెట్ ధరలను సవరించడం సంస్థలో అనవాయితీగా వస్తోంది.' అని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది.

# తప్పకుండ వర్గీకరణ జరుగుతుంది, కానీ మనం ఓపికగా ఉండాలి.

శాసనసభ / హైదరాబాద్ : మాదిగ,మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సమేళనం నిర్వహించిన నామిడ్ల శ్రీను, వారి బృందానికి నా ధన్యవాదములు తెలిపారు కడియం శ్రీహరి.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నేను సుప్రీం కోర్ట్ తీర్పు లోబడే నేను మాట్లాడుతానని, షెడ్యూల్ కుల వర్గీకరణను నేను మనసా.. వచా కట్టు పడి వుంటానన్నారు. ధండోరా ఉద్యమానికి నేను అన్ని సందర్భాలలో ముందు ఉండి నడిపిచానని, ఉద్యమానికి ప్రధాన కారణం మంద కృష్ణ మాదిగ అని నేను ఒప్పుకుంటున్న,ఐనవాళ్లే ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు కడియం శ్రీహరి. తప్పకుండ వర్గీకరణ జరుగుతుంది,కానీ మనం ఓపిక గా ఉండాలని, సుప్రీం కోర్టులో ఆరుగురు జడ్జిలు ఈ వర్గీకరణ కు మద్దతు ఇచ్చారు, ఒక్క జడ్జి మాత్రమే మద్దతు ఇవ్వలేదన్నారు కడియం శ్రీహరి.నేను షెడ్యూల్ క్యాస్ట్ రిజర్వేషన్ పొంది నేను ఈ స్థాయిలో వున్నానని, క్రీమి లేయర్ ని మనం ఒప్పుకోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ని మనం తప్పు పట్టనవసరం లేదని, మంద కృష్ణ మాదిగకు, కడియం శ్రీ హరికి ఎంత చిత్త శుద్ధి ఉందో రేవంత్ రెడ్డి కి కూడా అంత చిత్త శుద్ధి ఉంది వర్గీకరణ విషయంలో అని ఆయన తెలిపారు. కమిషన్ రిపోర్ట్ రాగానే తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేస్తదని ఆయన పేర్కొన్నారు. మన వర్గీకరణకు మద్దతు తెలిపిన వ్యక్తి మన ముఖ్యమంత్రి అని, కేంద్ర ప్రభుత్వంకి బాధ్యత లేదా, సుప్రీంకోర్టు తీర్పు వెల్లువడగానే ఎందుకు మీరు మాట్లాడటం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# రూ.2 వేల నోట్లపై ఆర్బీఐ కీలక ప్రకటన



శాసనసభ / హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా రద్దైన రూ.2 వేల నోట్ల గురించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. దేశంలో చలామణి అయిన 2 వేల రూపాయల నోట్లలో దాదాపు 98.04 శాతం నోట్లు ప్రజల నుంచి తిరిగి బ్యాంకులకు వచ్చి చేరినట్లు సోమవారం ఆర్బీఐ తెలిపింది.కేవలం రూ.6,970 కోట్ల రూపాయల విలువ కలిగిన 2 వేల రూపాయల నోట్లు మాత్రమే ప్రస్తుతం ప్రజల దగ్గర ఉన్నట్లు ఆర్బీఐ పేర్కొంది. 2023, మే 19న చలామణి నుంచి 2 వేల రూపాయల నోట్లను ఉపసంహరించినట్లు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్బీఐ ఈ ప్రకటన చేసే సమయానికి, అంటే మే 19, 2023 నాటికి దేశంలో 3.56 లక్షల కోట్ల విలువైన 2 వేల రూపాయల నోట్లు చలామణిలో ఉన్నాయి. అక్టోబర్ 31, 2024 నాటికి చలామణిలో ఉన్న 2 వేల రూపాయల నోట్ల సంఖ్య రూ.6,970 కోట్లకు పడిపోయినట్లు ఆర్బీఐ వెల్లడించింది.ఆ తర్వాత నుంచి ఆర్బీఐకి చెందిన 19 ఆఫీసుల్లో 2 వేల నోట్లు మార్చుకునే అవకాశాన్ని ఆర్బీఐ కల్పించింది. బెంగళూరు, హైదరాబాద్, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగర్, చెన్నై, గౌహతి, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్ కత్తా, లక్నో, ముంబై, నాగ్ పూర్, పాట్నా, న్యూఢిల్లీ, తిరువనంతపురం, అహ్మదాబాద్ ఆర్బీఐ ఇష్యూ ఆఫీసుల్లో 2 వేల నోట్లను డిపాజిట్ గానీ, ఎక్సేంజ్ గానీ చేసుకోవచ్చు. పోస్ట్ ఆఫీసుల్లో కూడా 2 వేల నోట్లను మార్చుకునే అవకాశం ఉంది.

# సాంకేతికతతో అన్నదాతల సాగు ఖర్చులు తగ్గించాలి..

నేటి ఆధునిక యుగంలో సాంకేతికతను వినియోగించి రైతులకు సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. నాడు ఐటీ ఎలా అయితే గేమ్ ఛేంజర్ అయ్యిందో.. రానున్న రోజుల్లో పకృతి వ్యవసాయం కూడా గేం ఛేంజర్ అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రకృతి సేద్యంలో ఎపి పయనీర్ గా నిలవాలని.దీనికి టెక్నాలజీని జోడించడం ద్వారా అనూహ్య, అద్భుత ఫలితాలు సాధించవచ్చని సిఎం అన్నారు. ప్రకృతి సేద్యం అగ్రిడీప్ టెక్ విధానంతో దేశానికి ఏపీ వ్యవసాయ రంగంలో దిక్సూచి అయ్యేలా చేయాలని.. అందుకు అవసరమైన ప్రణాళికలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఖర్చులు గణనీయంగా పెరిగి రైతులకు సాగు భారంగా మారిన పరిస్థితుల్లో టెక్నాలజీ ద్వారా ఆ ఖర్చులు తగ్గించాలని అన్నారు.పంటల సాగులో డ్రోన్ల వాడకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పంటల సాగుకు 40 వేల డ్రోన్లు అవసరం పడతాయని అధికారులు వివరించారు. సాగులో డ్రోన్లకు కేంద్ర ప్రభుత్వం రూ.8 లక్షల వరకు సబ్సిడీ ఇస్తుందని. తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కూడా కల్పిస్తుందని.ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సిఎం సూచించారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు డ్రోన్ లపై శిక్షణ ఇచ్చి డ్రోన్ పైలెట్లుగా తీర్చిదిద్దితే ఇదొక కుటీర పరిశ్రమ అవుతుందన్నారు. గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పకృతి సేద్యాన్ని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని తెలిపిన అధికారులు.ప్రకృతి సేద్యంతో సాగయ్యే పంటలు సాధారణ పంటలకంటే ఎక్కువగా వరదలు, విపత్తులను తట్టుకుంటున్నట్లు పరిశీలనలో తేలిందని అధికారులు వివరించారు. రెండు నెలల క్రితం వచ్చిన భారీ వర్షాలు, వరదల సమయంలో చేసిన స్టడీలో ఈ విషయాలు వెలుగు చూశాయని తెలిపారు. ఒకే ప్రాంతంలో పక్క పక్కనే ప్రకృతి సాగు, సాధారణ సాగు చేసిన ఒకే రకమైన పంటలు. వరదలకు దెబ్బతిన్న శాతాన్ని పరిశీలించి తాము ఈ అంశంపై నివేదిక సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.వరదల కారణంగా కెమికల్ ఫార్మింగ్ జరిగే పంటలు 100 శాతం దెబ్బతింటే.ఆ పక్కనే ఉన్న ప్రకృతి వ్యవసాయం కింద సాగయ్యే పంట 10 శాతం మాత్రమే దెబ్బతిన్నట్లు తాము గుర్తించామని అధికారులు తెలిపారు. ఇది చాలా కీలకమైన అంశమని.రైతులను ప్రకృతి సాగు వైపు తీసుకువెళ్లడానికి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని సిఎం అన్నారు. ఇలాంటి సమాచారాన్ని ప్రజల వద్దకు చేర్చి వారిని పకృతి సేద్యం లాభాల గురించి తెలుసుకునేలా చేయాలని సిఎం చెప్పారు. అంతకుముందు అధికారులు పంట ఉత్పత్తుల పెంపు, సాగు విస్తీర్ణం పెంపు, భూసార పరీక్షలు వంటి అంశాల్లో తీసుకున్న చర్యలను సీఎంకు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా భూసార పరీక్షలు చేసి రైతులకు అవసరమైన పోషకాలు అందించే పరిస్థితి రావాలని సిఎం అన్నారు. జూలై నెలలో జరిగిన పంటనష్టానికి సంబంధించి రూ.37 కోట్లు రైతులకు పరిహారం కింద చెల్లించాల్సి ఉందని అధికారులు చెప్పగా ఆ నిధుల విడుదలకు సిఎం అంగీకారం తెలిపారు. సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదలతో రైతుల పంటనష్టానికి గాను రూ.319 కోట్లు నెలరోజుల వ్యవధిలోనే చెల్లించినట్లు అధికారులు తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ సూచనల ప్రకారం ఈ రబీ నుంచి పాత పద్దతిలో క్రాప్ ఇన్స్యూరెన్స్ అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

# టెర్రరిస్టుల్లా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడమేంటి? కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై హరీశ్‌రావు ఆగ్రహం

రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ముందు శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి హరీశ్‌రావు బైఠాయించారు. అరెస్టు చేసిన మాజీ సర్పంచ్‌లను విడుదల చేయాలని పోలీసు స్టేషన్ ముందు బైఠాయించారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న మాజీ సర్పంచ్‌ల పట్ల కర్కషంగా వ్యవహరించడంపై హరీశ్‌రావు ఈ సందర్భంగా మండిపడ్డారు. సర్పంచ్‌ల మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. అప్పులు చేసి, భార్యాపిల్లల మీదున్న బంగారం అమ్మి పనులు చేశామని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు అడిగితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తున్నదని విమర్శించారు.కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఎంతో కృషి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఉత్తమమైన గ్రామాలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందంటే, ప్రధాని అవార్డులు, పంచాయతీ అవార్డులు సాధించిందంటే అందులో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. మంచి పనులు చేసిన సర్పంచులకు ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిక్ష వేస్తున్నారని మండిపడ్డారు. బడా కాంట్రాక్టర్లకు వందల కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారని.. కానీ పనులు చేసిన పాపానికి పేద సర్పంచులు శిక్ష అనుభవించాలా అని ప్రశ్నించారు.లక్షా 50వేల కోట్లతో మూసీని బాగు చేస్తానని అంటున్నావు. కానీ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసిన సర్పంచులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చి 10 నెలలు దాటింది పది లక్షల బిల్లులు కూడా వారికి చెల్లించలేదని అన్నారు. నాలుగైదు సారు హైదరాబాద్‌కు వచ్చి మొర పెట్టుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా పంచాయతీ శాఖ మంత్రి సర్పంచులను చర్చలకు పిలవాలని.. పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మూసీ ప్రక్షాళనను అడ్డుకొని బద్నాం చేయాలనుకుంటున్నారు

అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని, లేదంటే మూసీ మురికి ప్రజలను మరింత పీడిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే ఇక రాజకీయాల్లో కొనసాగడం వృథా అన్నారు.కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ఆ నదుల నీళ్లతో వ్యవసాయం చేస్తుంటే మూసీ పరీవాహక ప్రాంతంలోని నల్గొండ ప్రజలు మురికి నీటిని ఎందుకు వాడుకోవాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళన కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని విమర్శించారు. దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు కాళ్లు, చేతులు వంకరలు పోయి, క్యాన్సర్ వంటి జబ్బులతో చచ్చిపోతుంటే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు.

# మాజీ సర్పంచ్‌ల బకాయిలపై ప్రకటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

మాజీ సర్పంచ్‌లు రాజకీయ పార్టీల ఉచ్చులో పడవద్దని సూచించారు. సర్పంచ్‌లకు వచ్చే మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని... కానీ, ఆనాడు సర్పంచ్ ల ఆత్మహత్యలకు కారణమైన వారే ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. భారీ వర్షాల కారణంగా వరదలు వచ్చినప్పుడు మన వద్ద రూ.10 వేల కోట్ల నష్టం సంభవిస్తే... కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందన్నారు.

# మా నోటికాడి పళ్లెం లాక్కోవొద్దు.. కాంగ్రెస్‌పై జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ఎంతో కష్టపడ్డాం.కాంగ్రెస్ పార్టీలో చేరే ఎమ్మెల్యేల కోసం పాత వారిని పక్కన పెట్టకండని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని పవర్‌లోకి తీసుకురావడానికి కష్టపడితే నేడు నోటికాడ పళ్లెం లాక్కున్నట్లు అయింది మా పరిస్థితి అన్నారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా కూడా.. అవమానాలు ఎదుర్కొంటునే ఉన్నామన్నారు.పది సంవత్సరాలు సర్వశక్తులు ఒడ్డిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉండాలన్నారు.కాగా, తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను జీవన్‌రెడ్డి మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నప్పటికి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని తప్పుబట్టారు. అంతేకాదు పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు ఆయన లేఖ రాసిన విషయం తెలిసిందే.

# సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా

రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతున్నదని, పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని ప్రభుత్వం చూస్తున్నదని మండిపడ్డారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమాననికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేసిన సర్పంచ్ లను వెంటనే విడుదల చేయాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.'రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతోంది. పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని చూస్తుంది ప్రభుత్వం. రాష్ట్రంలోని సమస్యలు గాలికి వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు ఊరేగుతున్నారు. సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా. శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు. పల్లె ప్రగతి పేరిట మేము చేపట్టిన కార్యక్రమాననికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ చిగురు తింటే చాలు సర్వరోగాలు మాయం !!

వేప చెట్టు ఔషధ గుణాలతో ప్రసిద్ధి పొందింది. వేప చిగురును ఆయుర్వేదం సర్వరోగ నివారిణిగా పరిగణిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేప చిగురు తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం.

వేప పత్రాల్లో ఉండే యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వేప చిగురు తీసుకోవడం అనేది పూర్వం కాలం నుంచే ఆచరణలో ఉన్న ఆరోగ్యకరమైన పద్ధతి.

**1. శరీర శుద్ధి**

వేప చిగురు తినడం శరీర శుద్ధి కోసం ఉత్తమ మార్గంగా భావిస్తారు. వేపలో నేచురల్ డీటాక్సిఫైయింగ్ గుణాలు ఉండడం వలన, రక్తం శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వేప చిగురు తీసుకోవడం వల్ల, శరీరంలో ఉన్న హానికరమైన టాక్సిన్లు బయటకు వెళ్లి రక్తం స్వచ్ఛంగా మారుతుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా మరియు నిగారింపు కలిగినట్లు కనపడుతుంది.

**2. ఇన్ఫెక్షన్ నివారణ**

వేపలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉండటం వలన, శరీరంలో హానికరమైన బ్యాక్టీరియా మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. ఉదయం వేప చిగురు తినడం ద్వారా శరీర రోగ నిరోధక శక్తి పెరిగి, ఇన్ఫెక్షన్లకు బలమైన నిరోధక శక్తిని ఏర్పరుస్తుంది.

**3. రోగ నిరోధక శక్తి పెరుగుదల**

వేప చిగురు తీసుకోవడం రోగ నిరోధక శక్తిని పెంచడంలో చాలా ఉపయోగపడుతుంది. వేపలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, శరీరాన్ని రోగాలకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని ఇస్తాయి. తద్వారా, పలు రకాల వైరల్ మరియు బాక్టీరియల్



ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. దీనివల్ల తరచుగా జలుబు, జ్వరాలు రావడం తగ్గుతుంది.

**4. జీర్ణక్రియ మెరుగ్గా ఉండటానికి**

వేప చిగురు తినడం జీర్ణక్రియను సాఫీగా నిర్వహించడానికి సహాయపడుతుంది. వేపలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, ఆంత్రములలో క్రమంగా సంయమనం కలిగించడం ద్వారా జీర్ణ సంబంధమైన సమస్యలు తగ్గుతాయి. ఉదయాన్నే వేప చిగురు తినడం వల్ల, గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గి, ఆహారం సులభంగా జీర్ణమవుతుంది.

**5. చర్మ ఆరోగ్యం మెరుగుదల**

వేప చిగురులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఔషధ గుణాలు చర్మానికి చాలా మేలు చేస్తాయి. ఈ గుణాలు చర్మ కణాలను రక్షించి, చర్మం పై ముడతలు మరియు ఇతర సమస్యలను తగ్గిస్తాయి. ఖాళీ కడుపుతో వేప చిగురు తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మరియు ఆరోగ్యంగా ఉంటుంది.

**6. బరువు తగ్గడంలో సహాయం**

వేప చిగురు అనేది ప్రాకృతిక డీటాక్సిఫైయర్. ఇది శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. వేపలో ఉండే ప్రత్యేక గుణాలు లిపిడ్ సులభంగా కరిగేలా చేస్తాయి, తద్వారా సులువుగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది.

**7. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ**

వేప చిగురును ఉదయం తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేపలో ఉన్న రసాయనాలు రక్తంలో ఇన్సులిన్ స్థాయిలను క్రమబద్ధం చేయడంలో సహాయపడతాయి. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచిది.

**8. నోటిలో ఆరోగ్యం**

వేప చిగురును నమలడం వలన నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించి, దంత సమస్యలను నివారిస్తాయి. ప్రతి ఉదయం వేప చిగురు తినడం వలన నోటి సుగంధం మెరుగుపడి, దంతాలు, దంతముల వద్ద సమస్యలు తగ్గుతాయి.

**9. మెదడు ఆరోగ్యం**

వేపలో కొన్ని ప్రత్యేక రసాయనాలు మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. వేప చిగురును ఖాళీ కడుపుతో తినడం ద్వారా మెదడు కణాలు ఉత్తేజితమై మెరుగైన స్థితిలో పనిచేస్తాయి. దీని వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండి, మెదడు చురుకుగా ఉంటుంది.

అంతిమంగా, ఖాళీ కడుపుతో వేప చిగురు తినడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, దీన్ని ప్రతి రోజు కొంతమందికి అసౌకర్యం కలిగించే అవకాశం కూడా ఉంది కాబట్టి, ప్రతిరోజు కాకుండా వారంలో కొన్ని రోజులే తీసుకోవడం ఉత్తమం

# గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ఆర్టీసీ



**శాసనసభ / హైదరాబాద్ :** బస్సు టికెట్ ధరలను పెంచిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ ఆర్టీసీ తెలిపింది. రెగ్యులర్ సర్వీస్‌లకు సాధారణ చార్జీలే అమల్లో ఉన్నాయి.దీపావళి తిరుగు ప్రయాణ రద్దీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం చార్జీలను మాత్రమే సంస్థ సవరించినట్టు అధికారులు తెలిపారు.ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఆ బస్సులు ఖాళీగా వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. గత 21 ఏళ్లుగా అనవాయితీగా వస్తోన్న ప్రక్రియ ఇది.దీపావళి పండుగ సమయంలో రెగ్యులర్ సర్వీసుల ద్వారానే ప్రయాణికులను సొంతూళ్లకు చేర్చడం జరిగింది. కానీ తిరుగు ప్రయాణంలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కి రద్దీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ఆది, సోమవారం నాడు రద్దీకి అనుగుణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఆదివారం నాడు కరీంనగర్ రీజియన్ నుంచి 127, రంగారెడ్డి నుంచి 105, వరంగల్ నుంచి 66, ఆదిలాబాద్ నుంచి 16 మొత్తంగా 360 ప్రత్యేక బస్సులనుహైదరాబాద్‌కు సంస్థ నడిపింది.సోమవారం సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలనుంచి మరో 147 సర్వీసులను ఏర్పాటు చేసింది. ఈ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీలను సవరించడం జరిగింది. ఈ బస్సులు మినహా మిగతా బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉన్నాయి. స్పెషల్ సర్వీసుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం టికెట్ ధరలను సవరించడం జరుగుతుందని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం మరోసారి స్పష్టం చేస్తుంది. సాధారణ రోజుల్లో యథావిధిగా సాధారణ టికెట్ ధరలే ఉంటాయి. స్పెషల్ సర్వీసులకు టికెట్ ధరలను సవరించడం సంస్థలో అనవాయితీగా వస్తోందని తెలంగాణ ఆర్టీసీ అధికారి తెలిపారు.

# ఒక్కరోజే రూ.1300 తగ్గిన బంగారం.. అదే బాటలో వెండి ధర.. కారణమిదే..!



గతవారం ధగధగ మెరిసిన బంగారం, వెండి ధరలు సోమవారం భారీగా తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1300 తగ్గి రూ.81,000లకు పడిపోయింది.స్టాకిస్టులు, రిటైల్ వ్యాపారుల నుంచి భారీ అమ్మకాలు జరగడం వల్లే బంగారం ధరలు తగ్గాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.82,400 పలికితే, శుక్రవారం బెంగళూరులో రూ.83,050లతో జీవిత కాల గరిష్ట రికార్డు నెలకొల్పింది. అలాగే కిలో వెండి ధర రూ.4,600 క్షీణించి 94,900 వద్ద స్థిర పడింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం కాంట్రాక్ట్ తులం ధర రూ.329 పడిపోయి 78,538లకు చేరుకున్నది. కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.412 పతనమై రూ.95,071 వద్ద స్థిర పడింది.మరో రెండు రోజుల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడడంతోపాటు మరో దఫా వడ్డీరేట్ల తగ్గింపు విషయమై యూఎస్ ఫెడ్ రిజర్వు నిర్ణయం వెల్లడించనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్ల సెంటిమెంట్స్‌లో మిశ్రమ ధోరణి నెలకొంది. ఎంసీఎక్స్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.78,000–79,000 మధ్య స్థిర పడుతుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఒడిదొడుకులకు గురి అవుతున్నాయి. కామెక్స్ గోల్డ్‌లో ఔన్స్ బంగారానికి 2730 డాలర్లతో ముగిసింది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 3.6 డాలర్లు పుంజుకుని 2752.80 డాలర్ల వద్ద స్థిర పడింది. మరోవైపు కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్ మార్కెట్లో ఔన్స్ వెండి ధర 32.94 డాలర్లకు చేరుకున్నది.

# మీరు షుగర్ పేషెంటా.. అయితే మీ గుండెను కాపాడుకోండి..!

సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవాళ్లతో పోల్చితే మధుమేహం సమస్య ఉన్నవాళ్లు గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఎక్కువ. అందుకే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో పెట్టుకోవాలి.డయాబెటిస్ లేని వారితో పోల్చితే డయాబెటిస్ ఉన్న వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం రెండింతలు ఎక్కువని పలు పరిశోధనలు కూడా తేల్చాయి. కాబట్టి గుండెను కాపాడుకోవాలంటే ముందుగా షుగర్ వ్యాధిని అదుపులో పెట్టడం చాలా ముఖ్యం. షుగర్‌ను అదుపు చేసే కొన్ని చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..



**1. ఆరోగ్యకరమైన డైట్**

డయాబెటిస్ వ్యాధి ఉన్నవారు తాము తీసుకోవాల్సిన, తీసుకోగూడని ఆహారాలను గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఫ్రైడ్ ఫుడ్స్, షుగర్ స్థాయిలు అధికంగా ఉండే ఫుడ్ ఐటమ్స్, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను అస్సలు తీసుకోకపోవడం ఉత్తమం.

**2. శారీరక వ్యాయామం**

షుగర్ సమస్య ఉన్నవారు రోజుకు కనీసం 30 నిమిషాలకు తగ్గకుండా వ్యాయామం చేయడం అవసరం. యోగాసనాలు వేయడం, ఎక్సర్‌సైజ్‌లు చేయడం ద్వారా రక్తంలో షుగర్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

**3. నిపుణుల పర్యవేక్షణలో మెడికేషన్**

షుగర్ మెడిసిన్ ఎలా పడితే అలా వాడకూడదు. ఎండోక్రైనాలజిస్ట్ లేదా డయాబెటాలజిస్ట్‌ను సంప్రదించి వారు రాసిన మెడికేషన్ మాత్రమే తీసుకోవాలి. అంతేగాక మెడిసిన్ వైద్యుడు చెప్పిన సమయానికి తీసుకోవాలి. సమయపాలన, రెగ్యులారిటీ లేకుండా ఔషధాలను వినియోగించడంవల్ల సరైన ఫలితం ఉండదు.

**4. బరువును అదుపులో ఉంచడం**

షుగర్ పేషెంట్‌లు కొందరు వెయిట్ లాస్ అయితే, మరి కొంతమంది వెయిట్ గెయిన్ అవుతుంటారు. ఇవి రెండూ ప్రమాదకరమే. కాబట్టి బరువును అదుపులో పెట్టుకోకపోతే గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉన్నది.

**5. కండ్లను కాపాడుకోవడం**

డయాబెటిస్ అదుపు తప్పితే కంటి సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉన్నది. కాబట్టి రెగ్యులర్‌గా కంటి పరీక్షలు చేయించుకోవాలి. లేదంటే కంటి లోపలి భాగాలు దెబ్బతిని చూపును కోల్పోయే ప్రమాదం ఉంది.

**6. మూత్ర పరీక్షలు**

షుగర్ పేషెంట్లు క్రమం తప్పకుండా మూత్ర పరీక్షలు చేయించుకోవాలి. దీనివల్ల ప్రొటీన్ లీకేజీ ఏమైనా ఉన్నదా, సీరమ్ క్రియాటినైన్ ఎంత ఉన్నది అనే వివరాలు తెలుస్తాయి. ఇలా తెలుసుకోవడం వల్ల భవిష్యత్తులో కిడ్నీ సమస్యలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

# ఈ 6 పనులు చేస్తే చాలు.. మీ శరీరంలో ఐరన్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి..!




మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక పోషకాలు అవసరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పోషకాల్లో ఐరన్ కూడా ఒకటి.ఇది చాలా ముఖ్యమైన పోషక పదార్థం. దీని వల్ల శరీరంలో రక్త కణాలు తయారవుతాయి. అయితే శరీరంలో ఐరన్ లోపిస్తే అప్పుడు మనకు శరీరం పలు సంకేతాలను చూపిస్తుంది. ముఖ్యంగా ఐరన్ లోపించడం వల్ల శక్తి స్థాయిలు తగ్గుతాయి. అలాగే చిన్న పని చేసినా చాలు తీవ్రంగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. ఇలా గనక ఎవరిలో అయినా లక్షణాలు ఉంటే ఐరన్ లోపం ఉన్నట్లు భావించాలి. అయితే కేవలం ఒక్క వారం రోజుల్లోనే మీ శరీరంలోని ఐరన్ లెవల్స్‌ను అమాంతం పెంచుకోవచ్చు. ఇందుకు పలు పనులను చేయాల్సి ఉంటుంది.

**ఎవరికి ఎంత ఐరన్ కావాలి..?**అమెరికాకు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) చెబుతున్న ప్రకారం 14 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారికి రోజుకు 11 మిల్లీగ్రాముల వరకు ఐరన్ అవసరం అవుతుంది. ఇది పురుషులకు మాత్రమే. అదే స్త్రీలకు అయితే 15 మిల్లీగ్రాములు అవసరం అవుతుంది. ఇక 19 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పురుషులకు రోజుకు 8 మిల్లీగ్రాములు, స్త్రీలకు 18 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం. గర్భిణీలకు రోజుకు 27 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం ఉంటుంది.అయితే శరీరంలో ఐరన్ లెవల్స్ అమాంతం పెరగాలంటే అందుకు పలు రకాల ఫుడ్స్ మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా చికెన్, మటన్ తినడం వల్ల ఐరన్ లెవల్స్‌ను అమాంతం పెంచుకోవచ్చు. నాన్ వెజ్ తినలేమని అనుకునేవారు పాలకూర, పప్పు దినుసులు, నట్స్, విత్తనాలు తినవచ్చు. దీంతో శరీరంలో ఐరన్ పుష్కలంగా పెరుగుతుంది. కేవలం ఒక్క వారం రోజుల్లోనే మీరు తేడాను గమనిస్తారు.**విటమిన్ సి కూడా కావల్సిందే..**అయితే మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకోవాలంటే అందుకు విటమిన్ సి ఎంతగానో దోహద పడుతుంది. కనుక ఐరన్ ఉండే ఆహారాలతోపాటు విటమిన్ సి ఉండే ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుది. మీరు తినే పాలకూర లేదా ఇతర ఆహారాలపై కాస్త నిమ్మరసం పిండి తింటే చాలు, ఐరన్ పుష్కలంగా లభిస్తుంది.అయితే కొన్ని రకాల ఫుడ్స్‌ను తీసుకోవడం వల్ల శరీరం ఐరన్ ను సరిగ్గా శోషించుకోలేదు. ముఖ్యంగా ఐరన్ లోపం ఉన్నవారు కాఫీ లేదా టీ తాగకూడదు. ఈ రెండింటిలోనూ ఉండే కెఫీన్, టానిన్స్ అనే సమ్మేళనాలు శరీరం ఐరన్‌ను శోషించుకోకుండా అడ్డుపడతాయి. కనుక ఈ పానీయాలను తీసుకోరాదు. అలాగే క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాలను కూడా ఐరన్ ఆహారాలతో కలిపి ఒకేసారి తినకూడదు. కాస్త విరామం ఇచ్చి తీసుకోవాలి. ఈ సూచనలు పాటించడం వల్ల శరీరం ఐరన్‌ను ఎక్కువగా శోషించుకుంటుంది.**ఐరన్ సరిపోకపోతే..**ఇక మనం తినే ఆహారాల వల్ల లభించే ఐరన్ సరిపోకపోతే అప్పుడు డాక్టర్‌ను కలిసి ఐరన్ ట్యాబ్లెట్లను వాడుకోవచ్చు. వీటిని ఎట్టి పరిస్థితిలోనూ సొంతంగా వాడరాదు. లేదంటే సమస్యలు వస్తాయి. మీ ఇంట్లో వంట పాత్రలు నాన్ స్టిక్ కుక్ వేర్ కాకుండా ఐరన్‌తో చేసిన పాత్రలను వాడండి. దీంతో కూడా మనం తినే ఆహారాల్లోకి ఐరన్ చేరుతుంది. అది అక్కడి నుంచి మన శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ విధంగా ఐరన్ లోపం సమస్య నుంచి బయట పడవచ్చు.

# రోజూ గుప్పెడు అవిసె గింజలను తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?



మనం ఆరోగ్యంగా ఉండేందుకు కచ్చితంగా రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మనం రోజూ తినే అన్నం, కూరల వల్ల పోషకాలు లభించడం కష్టమే.అన్ని రకాల పోషకాలు మనం తినే రోజువారి ఫుడ్‌తో అయితే లభించవు. అందుకని సాయంత్రం సమయంలో ఏవైనా ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలి. దీంతో అన్ని పోషకాలను అందుకునేందుకు వీలుంటుంది. ఇక సాయంత్రం సమయంలో చాలా మంది చిరుతిళ్లను తింటుంటారు.**గుండె ఆరోగ్యానికి..**అవిసె గింజలను తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. దీని వల్ల గుండె పోటు రాదు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ గింజల్లో రెండు రకాల ఫైబర్ ఉంటుంది. సాల్యుబుల్, ఇన్‌సాల్యుబుల్ అని రెండు రకాల ఫైబర్‌లు ఈ గింజల్లో ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. రోజూ సుఖ విరేచనం అయ్యేలా చేస్తాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది.**బరువు తగ్గవచ్చు..**అవిసె గింజల్లో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. కనుక అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్నవారు రోజూ అవిసె గింజలను తింటే మేలు జరుగుతుంది. ఈ గింజల్లో లిగ్నన్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో యాంటీ ఏజింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి. అంటే వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయన్నమాట. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది.అవిసె గింజల్లో సహజసిద్ధమైన ఫైటో ఈస్ట్రోజన్స్ ఉంటాయి. అందువల్ల స్త్రీలకు రుతు సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. హార్మోన్ల అసమతుల్యత తగ్గుతుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.రోజువారి ఆహారంలో వీటిని తప్పనిసరిగా భాగం చేసుకోవాలి.

# స్టాక్ మార్కెట్లు క్రాష్.. రూ.8లక్షలకోట్ల మదుపరుల సంపద ఆవిరి..!



భారతీయ స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రభావం దేశీయ మార్కెట్లపై భారీగా ప్రభావం చూపింది. యూఎస్ ఎన్నికల రాజకీయంతో పాటు పెట్టుబడులను విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఉపసంహరించు కోవడంతో మదుపరులు సెంటిమెంట్ దెబ్బతిన్నది.మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. దాదాపు ఒకే రోజు రూ.8లక్షల కోట్లకుపైగా సంపదను ఇన్వెస్టర్లు నష్టపోయారు. ఉదయం క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సేపటికే సెన్సెక్స్ 1400 పాయింట్ల వరకు పతనమైంది.ప్రస్తుతం సెన్సెక్స్ 1338 పాయింట్లు పతనమై.. 78385.84 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. అదే సమయంలో నిఫ్టీ నాలుగు నెలల కనిష్ఠానికి చేరుకున్నది. 448.4 పాయింట్లు పతనమై.. 23,855.95 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. సన్ ఫార్మా, బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్ షేర్లు పడిపోయాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోని సెక్టోరల్ ఇండెక్స్‌ల్లో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 0.57 శాతం పతనమైంది. నిఫ్టీ 50 స్టాక్‌ల జాబితాలో కేవలం 9 స్టాక్‌లు మాత్రమే లాభాలతో ప్రారంభం కాగా.. మిగిలిన 41 స్టాక్‌లు పతనమ్యాయి. మహీంద్రా అండ్ మహీంద్రా 3 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. ఆ తర్వాత సిప్లా, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్ ఉన్నాయి. టాప్ లూజర్స్‌లో సన్ ఫార్మా, బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి.ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్ప్, ఐఆర్‌సీటీసీ, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, రేమండ్, సుందరం ఫైనాన్స్, ఏబీబీ ఇండియా 2025 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించనున్నాయి. ఇదిలా ఉండగా.. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) శుక్రవారం రూ.211.93 కోట్ల విలువైన ఈక్విటీలను వెనక్కి తీసుకున్నారు.విదేశీ పెట్టుబడిదారులు అక్టోబర్‌లో భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి రూ.94వేలకోట్లు ఉపసంహరించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విదేశీ పెట్టుబడిదారులు అక్టోబర్‌లో పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 1.49 శాతం పెరిగి 74.19 డాలర్లకు చేరుకుంది.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 05 నవంబర్ - 2024



# 500 నోటు కాల్పించబోయాడు.. షాకింగ్ విషయం చెప్పిన స్టార్ హీరోయిన్

నటి రకుల్ ప్రీత్ సింగ్ నటించిన 'థ్యాంక్ గాడ్' చిత్రం దీపావళి సందర్భంగా బాక్సాఫీస్ వద్ద విడుదలైంది. ఇందులో సిద్ధార్థ్ మల్హోత్రా మరియు అజయ్ దేవగన్ హీరోలుగా నటించిన ఈ సినిమాలో ఆమె లేడీ లీడ్ పాత్రలో నటించారు.ఈ సినిమా ప్రమోషన్స్ లో రకుల్ ప్రీత్ తన రీల్ అలాగే రియల్ జీవితం గురించి మాత్రమే కాకుండా దీపావళి గురించి కూడా కొన్ని కామెంట్స్ చేసింది. ముఖ్యంగా రకుల్ ప్రీత్ దీపావళికి సంబంధించి మీకు ఏదైనా జ్ఞాపకం ఉంటే, అది చెబుతారా? అని అడిగితే తాను ఈశాన్య రాష్ట్రాల్లో న్నప్పుడు, దీపావళి సమయంలో ప్రజలు తమ ఇళ్ల వెలుపల అరటి చెట్లను నాటేవారు, దానిపై దీపాలు వెలిగించేవారు. అప్పట్లో మేం కూడా ఇంటి బయట అరటిచెట్టు మొక్కను నాటాం.ఆ ఆకులకు కర్రలు అంటించి కాల్చేవారు. అక్కడ ప్రజలు దీపావళి సందర్భంగా బాంబూ డ్యాన్స్ మొదలైనవి కూడా చేసేవారు. ఇదంతా నాకు భిన్నంగా ఉండేది. అలాగే నాకు దీపావళి అంటే చాలా ఇష్టం, కానీ క్రాకర్స్ అంటే ఇష్టం ఉండదు. నిజానికి ఐదో తరగతి నుంచే క్రాకర్స్ పేల్చడం మానేశాను. అలా చేయడానికి ఒక మరపురాని విషయం జరిగింది అని ఆమె చెప్పుకొచ్చింది. ఒక దీపావళి రోజున మా నాన్న 'ఈ 500 రూపాయల నోటు తీసుకుని కాల్చండి' అని చెప్పారు. నేను పాపా, ఇలా ఎందుకు అన్నావు? అని అడిగితే ఆయన అప్పుడు 'నువ్వు అదే పని చేస్తున్నావు. ఈ డబ్బుతో పటాకులు కొని కాల్చేస్తున్నారు. ఈ డబ్బుతో చాక్లెట్లు కొని పేదలకు ఇస్తే మంచిది అని అన్నారు. అప్పటికి నా వయసు 9-10 ఏళ్లు. ఆ మాటలు నచ్చడంతో తండ్రితో కలిసి వెళ్లి మిఠాయిలు తెచ్చి నిరాశ్రయులకు పంచానని అన్నారు.. అందులో నాకు లభించిన ఆనందం పూర్తిగా వేరు. అప్పటి నుంచి నేను ఎప్పుడూ క్రాకర్స్ పేల్చలేదు అని ఆమె చెప్పుకొచ్చింది.


# అనుష్క బర్త్‌డే.. క్రిష్ మూవీ నుంచి స్పెషల్ అప్‌డేట్





గత ఏడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది నటి అనుష్క శెట్టి. ఈ సినిమా సూపర్ హిట్ సాధించడంతో వరుస ప్రాజెక్ట్‌లను ఒకే చేస్తుంది ఈ భామ.ఇప్పటికే మలయాళం కథనార్ అనే సినిమాతో పాటు తెలుగులో భాగమతి సీక్వెల్ సినిమాలో నటిస్తున్న ఈ భామ వేదం దర్శకుడు క్రిష్‌తో ఘాటి అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 4 ఏండ్ల ముందు మొదలైన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు చివరిదశకు చేరుకుంది.ఇప్పటికే 90% షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం మరో నాలుగు రోజుల్లో గుమ్మడికాయ కూడా కొట్టబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే నవంబర్ 07 అనుష్క శెట్టి బర్త్‌డే. ఈ సందర్భంగా మూవీ నుంచి గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. కొండపోలం వంటి డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది.

# మహా శివరాత్రికి వస్తున్న నితిన్ 'తమ్ముడు'




హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు టాలీవుడ్ హీరో నితిన్. ఇప్పటికే భీష్మ లాంటి హిట్టు అందించిన దర్శకుడు వెంకీ కుడుములతో రాబిన్ హుడ్ సినిమా చేస్తున్న నితిన్ వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి 'తమ్ముడు' సినిమా చేస్తున్నాడు.ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు-శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ సగానికి పైగా కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది.ఈ సినిమాను మహా శివరాత్రి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో ఊరి ప్రజలంతా తరుముతూ ఉంటే నితిన్ ఒక పాపని భుజాన ఎత్తుకుని పరిగెత్తడం చూడవచ్చు. ఈ సినిమాలో కాంతార ఫేం సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం.ఇక ఈ సినిమాతోనే తెలుగు సీనియర్ నటి లయ రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. లయ చివరిగా టాటా బిర్లా మధ్యలో లైలా అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. ఇక చాలా రోజుల తర్వాత నితిన్ సినిమాతో మళ్లీ తెలుగులో అడుగుపెట్టబోతుంది. ఈ చిత్రంలో నితిన్‌కు అక్కగా లయ నటించనున్నట్లు సమాచారం. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నాడు.

# సేవ చేసేందుకు వచ్చిన వాళ్లే.. తెలుగు వారిపై నటి కస్తూరి వివాదాస్పద వ్యాఖ్యలు



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని నటి కస్తూరి. తమిళనాడు బీజేపీ నాయకురాలైన కస్తూరి తాజాగా బీజేపీ సభలో ద్రావిడ సిద్ధాంత వాదులను, వారి ఐడియాలజీని ప్రశ్నించే క్రమంలో తమిళనాడులోని బ్రాహ్మణులకు మద్దతుగా మాట్లాడుతూ..తెలుగు ప్రజలపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి.రాజులకాలంలో అంత:పురం మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన వాళ్లే తెలుగువారని.. అలా వచ్చినవారు ఇప్పుడు తమది తమిళ జాతి అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడింది. 300 ఏండ్ల క్రితం ఒక రాజు వద్ద అంత:పుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు తమిళనాడుకు వచ్చారు. ఇప్పుడు వారు తమది తెలుగు జాతి అంటుంటే మరి ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పేందుకు మీరెవరంటూ ప్రశ్నించింది.ప్రస్తుతం తమిళనాడు ఐదుగురు తెలుగు మాట్లాడే మంత్రులున్నారు. ఇతరుల ఆస్తులను లూటీ చేయొద్దు. ఇతరుల భార్యలపై మోజుపడొద్దు. ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలను చేసుకోవద్దని బ్రాహ్మణులు చెబుతున్నారు. ఇలా మంచి మాటలు చెబుతున్నారు కాబట్టే తమిళనాడులో వారికి వ్యతిరేకంగా ప్రచారం సాగుతోందని కస్తూరి కామెంట్స్ చేసింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట, తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# లక్కీ భాస్కర్ చేయడానికి కారణం అదే: దుల్కర్ సల్మాన్



"మంచి ఉద్దేశంతో ఉన్న వ్యక్తులు కలిసి... ప్రేక్షకుల ఆలోచనల్ని గౌరవించి సినిమా చేస్తే తప్పకుండా విజయం సాధిస్తామనేది నా నమ్మకం. నా కెరీర్‌లో ఇప్పటివరకూ నేను తెలుసుకున్న నిజం అదే.జయాపజయాలు, పురస్కారాల కోసం ఆలోచించకుండా ప్రేక్షకులకు వినోదం పంచాలనే 'లక్కీ భాస్కర్' చేశాం. ఈ సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అన్నారు దుల్కర్ సల్మాన్. ఆయన కథా నాయకుడిగా నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. మీనాక్షి చౌదరి కథానాయిక. వెంకీ అట్లూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. దీపావళి సందర్భంగా విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఆదివారం హైదరాబాద్‌లో విజయోత్సవాన్ని నిర్వహించింది. సినీ ప్రముఖులు దిల్‌రాజు, నాగ్ అశ్విన్, హను రాఘవపూడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వేడుకని ఉద్దేశించి దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ "తెలుగు ప్రేక్షకులతో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. నన్నెంతగానో ఆదరిస్తున్నారు. మొదట 'మహానటి' కోసం నాగ్ అశ్విన్, స్వప్నదత్ నన్ను సంప్రదించినప్పుడు నాకు తెలుగు రాదు అని చెప్పాను. కానీ నన్ను తీసుకొచ్చి ఇలా నిలబెట్టారు. 'సీతారామం'తో నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాన్ని అందించారు హను రాఘవపూడి. ఇప్పుడు వెంకీ అట్లూరి. 'లక్కీ భాస్కర్' సినిమాకీ, ఇందులోని పాత్రలకీ తను ప్రాణం పోశాడ"ని అన్నారు.దర్శకుడు మాట్లాడుతూ "నేను నటుడిగా ఉన్నప్పుడు చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో సినిమా కోసం నన్ను హను రాఘవపూడి ఆడిషన్ చేశారు. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' సినిమా కోసం నాగ్ అశ్విన్ ఆడిషన్ చేశారు. మేం ముగ్గురం దుల్కర్ సల్మాన్‌తో సినిమా చేసి విజయాన్ని అందుకుని ఈ వేదికపై కలిశాం. 'ఏబీసీడీ' సినిమా చూసినప్పట్నుంచి దుల్కర్‌తో సినిమా చేయాలనుకున్నా. అది ఈ సినిమాతో కుదిరింది. కథ విన్న వెంటనే తను సినిమా చేయడానికి ముందుకొచ్చారు. డబ్బు గురించి కాకుండా, పేరు గురించి మాత్రమే ఆలోచించి రాజీపడకుండా సినిమా చేశారు నాగవంశీ" అన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి.ప్రకాశ్, సాయికుమార్, రాజ్ కుమార్ కసిరెడ్డి, గాయత్రి భార్గవి, శివన్నారాయణ, శశిధర్, శ్రీనాథ్ మాగంటి, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నటుడు విజయ్ దేవరకొండకు గాయం



యువ నటుడు విజయ్ దేవరకొండ గాయపడ్డారు. కొత్త సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా ఆయనకు స్వల్ప గాయమైంది. వెంటనే చిత్ర బృందం ఆయన్ను ఓ ఆస్పత్రికి తరలించింది. ఫిజియోథెరపీ పూర్తయిన తర్వాత విజయ్ మళ్లీ షూటింగ్‌లో పాల్గొన్నట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి.'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో నటిస్తున్నారు విజయ్. చ%ఎణ%12 వర్కింగ్ టైటిల్. ఈ సినిమా షూటింగ్‌లోనే గాయపడ్డారు. కేరళలో ఇటీవలో షెడ్యూల్ చిత్రీకరణ పూర్తికాగా ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సినిమాలో విజయ్.. పోలీసు అధికారిగా నటిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 28న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో, రవికిరణ్ కోలా డైరెక్షన్‌లోనూ విజయ్ హీరోగా సినిమాలు తెరకెక్కనున్నాయి.

# ఆ వైట్ బాల్ క్రికెట్ అప్రోచ్.. టెస్టులకు పనికిరాదు..: రోహిత్‌కు డీకే సూచన



సొంతగడ్డపై తొలిసారిగా టెస్టు సిరీస్‌ను 0-3 తేడాతో అవమానకర రీతిలో ఓడటంతో టీమ్ఇండియాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వేళ్లన్నీ సారథి రోహిత్ శర్మ వైపే చూపిస్తున్నాయి.ఈ సిరీస్‌లో పేలవమైన ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచాడు అతడు. గత కొంతకాలంగా టెస్టుల్లో ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ ఎక్కడ తప్పులు చేస్తున్నాడో అతడి సహచరుడు దినేశ్ కార్తిక్ వివరించాడు. పలు సలహాలూ ఇచ్చాడు.రోహిత్ టెస్టుల్లో గత 10 ఇన్నింగ్స్‌ల్లో చేసిన పరుగులు 133 మాత్రమే. దూకుడుగా ఆడేందుకు వెళ్లి వికెట్ సమర్పించుకుంటున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఆఖరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద షాట్ ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్ చేరాడు. దీనిపై డీకే స్పందిస్తూ.. ఇలాంటి అప్రోచ్ వైట్ బాల్ క్రికెట్‌లో ఆరంభంలో అతడికి గొప్ప ఫలితాలిచ్చిందేమో కానీ.. టెస్టుల్లో తన వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించాడు.ఆ కంఫర్ట్ జోన్ నుంచి రోహిత్ బయటకు రావాలని.. టెస్టుల్లో పెద్ద షాట్లు ఆడకుండా ఉండాలని కార్తిక్ పేర్కొన్నాడు. "టెస్టుల్లో ఇబ్బందుల్లో ఉన్నప్పుడు దూకుడుగా ఆడాలని రోహిత్ భావిస్తున్నాడని నేను అనుకుంటున్నా. వైట్ బాల్ క్రికెట్‌లో ఆడిన అప్రోచ్ టెస్టు క్రికెట్‌కు పనిచేయదు. కొద్దిగా ఒత్తిడికి గురికాగానే ప్రమాదకరమైన అటాకింగ్ షాట్‌కు ప్రయత్నిస్తున్నాడు" అని డీకే అన్నాడు.ఇక రోహిత్ తన టెక్నిక్‌ను నమ్ముకోవాలని.. భారీ షాట్లకు వెళ్లకుండా మరింత బ్యాలెన్స్‌డ్ అప్రోచ్‌తో ఆడాలని సూచించాడు. "రోహిత్ శర్మ ఓపెనర్‌గా తన బాధ్యతలను స్వీకరించినప్పుడు గతంలో ఏం చేశాడో ఇప్పుడు అలా చేయడం లేదు. అప్పుడు అతడు తన టెక్నిక్‌ను విశ్వసించేవాడు" అని డీకే తెలిపాడు.

# వన్డేల్లో ఫాస్టెస్ట్ వంద..చరిత్ర సృష్టించిన స్టార్క్



బ్యాటర్లే కాదు మేము కూడా వేగంగా సెంచరీ కొట్టగలం అని నిరూపించాడు ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో నిప్పులు చెరిగిన స్టార్క్..వంద వికెట్ల క్లబ్‌లో చేరాడు. సొంతగడ్డపై అత్యంత వేగంగా వికెట్ల సెంచరీ కొట్టేసిన యార్కర్ కింగ్ తమదేశ మాజీ పేసర్ బ్రెట్ లీ పేరిట ఉన్న రికార్డు బ్రేక్ చేశాడు.పాక్ ఆటగాడు సయీం ఆయూబ్ వికెట్ తీసిన స్టార్క్ 54 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయికి చేరుకున్నాడు. దాంతో, 55 ఇన్నింగ్స్‌ల్లో 100 వికెట్లు పడగొట్టిన బ్రెట్ లీ రెండో ర్యాంకుకు పడిపోయాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. మెల్‌బోర్న్ మైదానంలో ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌ల మధ్య తొలి వన్డే ఆసాంతం ఉత్కంఠగా సాగింది. మొదట ఆడిన పాక్ 46.4 ఓవర్లలో 203 పరుగులకే కుప్పకూలింది. స్కార్క్ మూడు వికెట్లు తీయగా.. కమిన్స్, జంపాలు రెండేసి వికెట్లు పడగొట్టారు.ఛేదనలో వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్(49), స్టీవ్ స్మిత్(44)లు మాత్రమే రాణించగా.. మిడిలార్డర్ విఫలమైంది. 185 పరుగులకే 8 వికెట్లు పడిన దశలో కెప్టెన్ ప్యాట్ కమిన్స్(32 నాటౌట్) బ్యాట్‌కు పనిచెప్పాడు. స్టార్క్‌తో కలిసి 19 పరుగులు జోడించి జట్టును విజయతీరాలకు చేర్చాడు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యం సాధించింది. ఇరుజట్ల మధ్య కీలకమైన రెండో మ్యాచ్ నవంబర్ 8న అడిలైడ్ ఓవల్ మైదానంలో జరుగనుంది.

# కుస్తీకి సిద్ధమవుతున్న ఎమ్మెల్యే.. ఒలింపిక్ పతకం కోసమేనా..?



పారిస్ ఒలింపిక్స్‌లో పతకం చేజారిన బాధలో రెజ్లింగ్ వదిలేసిన వినేశ్ ఫొగాట్ ఎట్టకేలకు యూ టర్న్ తీసుకోనుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన వినేశ్ మళ్లీ తనకెంతో ఇష్టమైన ఆటలో మెరువనుంది.మల్ల యోధురాలైన ఆమె ఒలింపిక్ పతకం కలను నిజం చేసుకోవడంపై దృష్టి పెట్టనుంది. అవును మీరు చదువుతున్నది నిజమే. రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కి తీసుకోవడంపై వినేశ్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికరమైన నాలుగు వాఖ్యాలున్న హిందీ పద్యాన్ని పోస్ట్ చేసింది.ఇంతకూ వినేశ్ తన పోస్ట్‌లో ఏం రాసిందంటే.. 'ఈరోజు నువ్వు అలసిపోయావు సరే. ఈరోజు నువ్వొక గాయపడిన పక్షివి. కానీ, నీలో ధైర్యం మాత్రం చెక్కుచెదరలేదు. నీ లక్ష్యం కోసం నువ్వు ఇంకా బతికే ఉండాలి' అంటూ వినేశ్ సంక్షిప్త పోస్ట్‌లో తన అభిమతాన్ని చెప్పకనే చెప్పింది. దాంతో, అభిమానులు 'వినేశ్ ది ఫైటర్.. రెజ్లింగ్‌కు మళ్లీ స్వాగతం' అంటూ కామెంట్లు పెడుతున్నారు.పారిస్ ఒలింపిక్స్ 51 కిలోల విభాగంలో ఫైనల్ చేరిన వినేశ్ ఫొగాట్ అనూహ్యంగా పతకం కోల్పోయింది. గోల్డ్ మెడల్ ఫైట్‌కు ముందు 100 గ్రాముల అదనపు బరువు కారణంగా ఆమెను అనర్హురాలిగా ప్రకటించారు. దాంతో, వినేశ్ పతక కల చెదిరింది. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఆమె క్రీడా కోర్టులో అప్పీల్ చేసింది. కానీ, సదరు కోర్టు సైతం తాము ఏమీ చేయలేమంటూ చేతులెత్తేసింది. దాంతో, నిరాశగా వినేశ్ స్వదేశానికి వచ్చేసింది.

# మహిళల చాంపియన్స్ ట్రోఫీకి వేళాయే.. తొలి సీజన్ షెడ్యూల్ వచ్చేసింది



ప్రపంచ క్రికెట్‌లో కొత్త చరిత్రకు అంతర్జాతీయ క్రికెట్ మండలి నాంది పలికింది. ఇప్పటికే పురుషుల క్రికెటర్లతో సమానంగా మహిళలకు వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటించిన ఐసీసీ మరో కీలక నిర్ణయంతో ముందుకొచ్చింది.మహిళల చాంపియన్స్ ట్రోఫీ నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తోంది. అంతేకాదండోయ్.. తొలి సీజన్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఈ మెగా టోర్నీలో ఆరు జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి.మహిళల చాంపియన్స్ ట్రోఫీ 2027లో శ్రీలంక వేదికగా జరుగనుంది. జూన్ జూలై నెలల మధ్య ఈ టోర్నీ అభిమానులను అలరించనుంది. ఐసీసీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ టోర్నీలో ఆరు జట్లు ఢీ కొననున్నాయి. వాటి మధ్య 16 మ్యాచ్‌లు నిర్వహిస్తామని ఐసీసీ తెలిపింది అయితే.. తొలి సీజన్‌లో ఆడే ఆ ఆరు జట్లు ఏవనేది ఐసీసీ ఇంకా వెల్లడించలేదు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌తో పాటు క్వాలిఫయింగ్ మ్యాచ్‌లను పరిగణనలోకి తీసుకొని టీమ్‌లను ఎంపిక చేస్తారని సమాచారం. అయితే.. త్వరలోనే టోర్నీ ఆరంభ వేడుకల తేదీతో పాటు.. టైటిల్ పోరు తేదీ సహా ఇతర వివరాలను త్వరలోనే ఐసీసీ స్పష్టం చేయనుంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

|| మంగళవారం 05 నవంబర్ - 2024|| పేజీలు : 4

# పత్తి రైతులను ఇబ్బంది పెట్టొద్దు

## - డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి





**చండూర్ నవంబర్ 4 (శాసనసభ న్యూస్):** కారుకాలం శ్రమించి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటను అమ్ముకునేందుకు వచ్చిన పత్తి రైతులను అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమరమైన మునుగోడు లోని సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత పది రోజుల క్రితం సిసిఐ కొనుగోలు ప్రారంభించి నేటికి రైతుల వద్ద పత్తి కొనుగోలు చేయకపోవడం సరైనది కాదన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మద్దతు ధర చెల్లించాలని పదేపదే సూచిస్తున్నాడని దానిని అధికారులు తప్పకుండా పాటించాలన్నారు. ఏడాది సకాలంలో వర్షాలు కురవక రైతులు ఒకటికి రెండు మూడు సార్లు విత్తనాలు నాటడంతో పాటు దున్నకానికి ఇతర ఖర్చులు అధికంగా పెట్టుబడి వచ్చిందన్నారు. అంతేకాకుండా అకాల వర్షంతో పత్తి తడిచి నేలపాలైందన్నారు అలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని, అధికారులు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసి మద్దతు ధరిస్తే రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, మేడి నాగలక్ష్మి యాదగిరి,మాజీ యం. పి. పి. మునుగోడు మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న,జాల వెంకన్న యాదవ్, తాటికొండ సైదులు పాలకూరి యాదయ్య, నడింపల్లి యాదగిరి,అరేకంటి యాదయ్య,నాయకులు సాగర్ల లింగస్వామి,పందుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# చింతపల్లి గూడకు బస్టాప్ ఉన్నట్టా లేనట్టా...?

## - దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్





**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** హైదరాబాద్-నాగార్జున సాగర్ ప్రధాన రహదారి చింతపల్లి గూడ స్టేజి వద్ద ఆగని బస్సులు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, ఫ్లెక్సీలులతో చింతపల్లి గూడ చౌరస్తా అస్తవ్యస్తంగా తయారయింది. అధిబట్ల మున్సిపాలిటీ చింతపల్లి గూడ రోడ్డుగుంతల మయంగా మారింది. బస్ స్టాప్ ఉన్నా బస్సులు అపని వైనం, చౌరస్తాలో ప్రతిష్టించిన డా,బీ.అర్ అంబేద్కర్ విగ్రహం, బస్ స్టాప్ చుట్టుపక్కల పరిసరాలు పిచ్చి మొక్కలు, చెత్త చదారం పేరుకుపోయాయి. డా,బీ. ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, వివిధ కాలేజీల ప్రకటనలు బోర్డుల వల్ల ప్రమాదంగా మారిన చౌరస్తా. పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న పాలకవర్గం, సంబంధిత అధికారులని, దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ పేర్కొన్నారు. ఇప్పుటికైనా సమస్యను పరిగణలోకి తీసుకొని డా,బి.ఆర్.అంబేద్కర్ గారిని గౌరవిస్తూ విగ్రహం చుట్టుపక్కల పిచ్చి మొక్కలు, చెత్త చెదరం లేకుండా ఫ్లెక్సీలు బోర్డులు తోలిగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని, చింతపల్లి గూడ చౌరస్తా బస్ స్తాప్ లో ప్రతి బస్ ఆగేల చూడాలని ఆదిభట్ల చైర్ పర్సన్ మరి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

# ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు!

## - ప్రముఖ న్యాయవాది, సంచార జాతుల జాతీయ నాయకులు గుండ్లపల్లి సత్యనారాయణ



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుకునే దిశగా కులగణన,స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ లపై గతంలో సుప్రీం కోర్టు ,హైకోర్టు ఇచ్చిన తీర్పుల ఆధారంగా భవిష్యత్ లో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర రావును కమిషన్ చైర్మన్ గా నియమించారు.డెడికేటెడ్ కమిషన్ నెల రోజుల్లోగా తన రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శి బీ సైదులు (ఐఎఫ్ఎస్) కమిషన్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.బీసీల పట్ల తనకున్న చిత్త శుద్ధి మరోసారి చూపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవత్ రెడ్డికి సంచార జాతుల తరపున స్వాగతిస్తూ ప్రముఖ న్యాయవాది, సంచార జాతుల జాతీయ నాయకులు గుండ్లపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కారు, ఆటో, బైకు ఒకదానికి ఒకటి ఢీ

## మహిళ మృతి చెందగా,నలుగురికి తీవ్ర గాయాలు, 11 మందికి స్వల్ప గాయాలు.

**యాచారం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** కారు, ఆటో,బైక్ ఒక దానికి ఒకటి ఢీకొనడంతో ఒకరు మృతి చెంది నలుగురికి తీవ్ర గాయాలై 11 మంది కి స్వల్ప గాయపడిన సంఘటన సోమవారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.స్థానికులు, తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నందివనపర్తి, గ్రామానికి చెందిన 14 మంది మహిళలు మాడ్గుల మండలం పరిసర ప్రాంతాల్లో పత్తి, పొలాల్లో కూలీకి పనిచేయటానికి వెళ్లి తిరిగి తమ గ్రామానికి వస్తున్నారు. యాచారం మండల కేంద్రంలోని డిఎస్ఆర్ గార్డెన్ వద్దకు చేరుకోగానే వెనక నుంచి వచ్చిన కారు ఆటోను ఢీకొనగా అది బైకును ఢీకొని పల్టీలు కొడుతూ రోడ్డు పక్కన చెట్ల పొదల్లో పడిపోవడంతో బుచ్చమ్మ,వాహనంపై ప్రయాణిస్తున్న అరుణ్ సాయి, నరేష్ కు తీవ్ర గాయాలు కాగా మరో 11మందికి స్వల్పంగా గ గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స కోసం 108 అంబులెన్స్ లో మాల్, లోని పీపుల్స్ ఆసుపత్రికి తరలించారు. బుచ్చమ్మ, (40) పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం భాగ్యనగరాన్ని తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించినట్టు తెలిసింది. యాచారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాల పై దృష్టి సారించాలి



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది.సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. జాయింట్ వెంచర్స్‌లో విలువైన ఆస్తులు ఉన్నాయి.. ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారన్నారు.ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం అయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రీయల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# కుటుంబాల సర్వే త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ





- ఐకెపి కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమావేశం
- ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- సర్వేలతో విద్యార్థుల చదువులు కొనసాగేనా
- ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారిన కుటుంబ సమగ్ర సర్వే

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 04) :** యాచారం మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి అధ్యక్షతనతో ఉపాధ్యాయులతో పాటు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పై త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ఆధారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా ప్రజలకు ప్రభుత్వం ఏ రకంగా దగ్గర అవ్వాలని కుల సర్వే, సమగ్రంగా ప్రతి కుటుంబం , ఇంటింటికి సమగ్ర సర్వే చేయాలని మండల అధికారులు ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 6 నుండి 19 వరకు సమగ్ర సర్వేను ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచన చేశారు. ఎస్ జి టి ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సర్వే చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడం వారు మానసికంగా ఒత్తిడికి గురి కావడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యార్థులకు బోధన చేయాలి. సర్వే 1 నుండి రాత్రి 10 గంటల వరకు , ఒక్కొక్కరికి 100 నుండి 150 కుటుంబాల సర్వే చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడం ఒత్తిడికి గురవుతున్నారు. విద్యార్థులకు విద్యాబోధన ఎలా చేయాలి? కుటుంబ సర్వే అదనంగా భారం మోపడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులపై, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, అధికారులు ఆలోచించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఎంఈఓ పాండురంగారెడ్డి, ఎంపీఎస్ఓ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి మహేందర్ అనారోగ్యంతో మృతి

**ఆయన ఇంటి నిర్మాణానికి దాతలు సహకరించండి**

**కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయామని భార్య ఆవేదన**





**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 04) :** మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మహేందర్ ( 40) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అంత్యక్రియలకు కూడా డబ్బులు లేని పరిస్థితి, గ్రామ ప్రజలే అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన కుటుంబాన్ని పలువురు నాయకులు, ప్రజలు పరామర్శించి సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోయా మని భార్య ఆవేదన:మాది పేద కుటుంబం కొడుకు చరణ్, కూతురు వైష్ణవి, ఇద్దరు చదువుకుంటున్నారు. భార్యాభర్తలం రోజు కూలి చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాం. కానీ కొన్ని రోజుల క్రితం నా భర్త అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి డబ్బు లేక అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగించాం, చివరికి డబ్బులు లేక వైద్యం చేయించుకోలేక నా భర్త అనారోగ్యంతో మృతి చెందాడు. అంత్యక్రియలు కూడా డబ్బులు లేని పరిస్థితి నాది. ఇల్లు కూడా లేదు ఎవరైనా పెద్ద మనసుతోని దాతలు ఇల్లు కట్టుకోవడానికి విరాళాలుగా ఇచ్చి ఆదుకోవాలని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

గ్రామస్తుల వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని మహేందర్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారోజు శ్రీనివాస్ చారి డిమాండ్ చేశారు.

# సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయండి - గంగాదేవి సైదులు



**చండూర్ నవంబర్ 4 (శాసనసభ న్యూస్) :** నవంబర్ (6)వ తేదీన చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ పరిధిలో రాయల్ గార్డెన్ లో నిర్వహిస్తున్న సిపిఎం మండల 8వ మహాసభ కు పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు . మండల కార్యదర్శి వర్గ సభ్యులు మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మా సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను. గంగాదేవి సైదులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పండిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని, ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, తూకంలో జరుగుతున్న రైస్ మిల్లులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని రైతాంగానికి అండగా ఉండి సమరశీల పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీ అని తెలియజేశారు. మూసి జలవిష కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ప్రజలను కదిలించి పాదయాత్రలు నిర్వహించింది సిపిఎం మని అన్నారు. పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి చౌటుప్పల్ ప్రాంతం వరకు సాగునీరు అందించాలని పోరాడిందని, ఇంకా వృత్తిదారుల పక్షాన, వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికుల పక్షాన, సంఘటిత ఆ సంఘటిత కార్మికుల పక్షాన, విద్యార్థి యువకుల సమస్యల పైన, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విద్యా, వైద్యం, ఉపాధి కోసం కూడా పోరాటాలు నిర్వహించామని ఈ మహాసభల సందర్భంగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని మండల సమగ్ర అభివృద్ధి కోసం తీసుకో పోయేపోరాటాల గురించి ఈ మహాసభలో చర్చించబోతున్నామని సైదులు తెలియజేశారు. ఈ మహాసభలను చౌటుప్పల ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సిపిఎం పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని తెలియజేశారు. ఈ సభను ఉత్సాహపూరితంగా జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేసి, స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళండి

- పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆగదు.
- మాజీ సర్పంచ్ లను అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదు.
- రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి.

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే,రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచుల అక్రమ అరె-స్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సర్పంచుల పెండింగ్ బిల్లుల సాధనకై చలో హైదరాబాద్ ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చిన రాష్ట్ర



సర్పంచుల సంఘం నేతలను, ఆయా సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించినట్లు బల్వంత్ రెడ్డితెలిపారు. అరెస్టు చేసిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆతర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

# దూడ అమ్మెరమ్మ చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ నవంబర్ 04 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నేరడుగొమ్ము మండలం వైజక్ కాలని గ్రామ మాజీ సర్పంచ్ దూడ బావోజి తల్లి దూడ అమ్మెరమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం నేరడుగొమ్ము మండలం వైజక్ కాలని గ్రామంలో అమ్మెరమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మెరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమ్మెరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట PACS చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నాయిని సుదీర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోకసాని తీర్పతయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,పల్స వెంకటయ్య, అరెకంటి రాములు,వాడిత్య బాలు, రమావత్ తులిసిరామ్,కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,SK. బషీర్,పేర్వాల వెంకటయ్య,ఫుల్ సింగ్,తదితరులు ఉన్నారు.

## నూజివీడు సీడ్స్ వారి సంధ్య 9359 వరి పంట పై క్షేత్ర ప్రదర్శన






**చండూర్ నవంబర్ 4 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలము మునుగోడు గ్రామానికి చెందిన తాటికొండ నరసింహ సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. టి.ఎస్.ఎల్. సైదులు మాట్లాడుతు గత 50 ఎండ్లకుపైగా రైతులకు నాణ్యమైన మరియు ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందిస్తున్నారు తద్వార ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి అన్నారు. అందులో భాగంగా వచ్చిన సంధ్య 9359 రకం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు, అగ్గి తెగులు, దోమకాటు ను సమర్థవంతంగా తట్టుకుంటుదన్నారు ప్రతీ కంకిలో అధిక గింజలు ఉ ఒడడంతో దిగుబడి కూడ అధికం గా వస్తుంది అన్నారు వానాకాలం, యసంగి రెండు పంటలకు అనుకూలం, ఈ కార్యక్రమానికి డిస్ట్రిబ్యూటర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతు గత 30 సంవత్సరాలుగా నూజివీడు కంపనీ విత్తనాలు అమ్ముతున్నము తీసుకెళ్లిన ప్రతీ రైతు సంతోషంగా ఉన్నారు అన్నారు, ఈ క్షేత్ర ప్రదర్శనకు వచ్చిన డీలర్స్ సంధ్య వరి క్షేత్రం ను చూసి చాలా బాగుందన్నారు వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేసిన్నారు.నూజివీడు ప్రతినిధి ఎమ్.డి.ఓ.నరసింహ పాల్గోన్నారు .

## 11 కె.వి. విద్యుత్ లైను మార్చాలని వినతి



**చండూరు నవంబర్ 4 (శాసనసభ న్యూస్ ):** చండూరు మండలంలోని బంగారు గడ్డ గ్రామంలో ని నాంపల్లి రోడ్ లో ఉన్న 11 కె.వి. విద్యుత్ లైను ఇళ్లపై లైన్ ఉ ందని వెంటనే మార్చాలని కోరుతూ సోమవారం ఇన్చార్జి విద్యుత్ ఏఈ ప్రవీణ్ రెడ్డి కి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా విద్యుత్ తీగలు ఇండ్లపైన ఉన్నాయని, గాలి దుమారం వచ్చినప్పుడు ఎప్పుడు ఏ తీగ తెగుతుందో అని భయంకరంగా ఉ ందన్నారు.గతంలో అధికారులకు ఎన్నోసార్లు చెప్పిన ఫలితం లేదన్నారు. స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించి లైన్ మార్చాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాగిల వెంకటయ్య, మాదగోని యాదయ్య, నకిరేకంటి యాదయ్య నాగిళ్ళ , అంజయ్య,సుంకరి నరేష్, నలపరాజు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం : పానగంటి శ్రీకాంత్





**దేవరకొండ నవంబర్ 04 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి గారి పిలుపు మేరకు నేడు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహములో ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇక నుండి ' ప్రజా పాలన ' లో నాణ్యమైన పౌష్టికాహారం అందనుంది అని అన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిని మరిపించేలా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసింది అని అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందని అన్నారు. గత ప్రభుత్వం అరకొరగా పెంచి నిర్లక్ష్యం వహించింది అన్నారు,సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. యూనివర్సిటీల వీసీల నియామకంతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే దిశగా నూతనంగా స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు. ఇచ్చిన మాటకు కట్టుబడి జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి కాంగ్రెస్ కొలువుల జాతరను కొనసాగిస్తుంది అన్నారు, విద్యార్థులకు భరోసానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కుంభం మధు, యనమల రమేష్, యేకుల సురేష్, రామావత్ వంశీ, నవిన్, రాజు హాస్టల్ విద్యార్థులు పాల్గోన్నారు.

## అంగన్వాడీలకు కులగనన నుంచి మినహాహించాలి : ఏఐటియుసి





**నల్గొండ, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బీసీ కులగనన సర్వే నుంచి అంగన్వాడీ టీచర్లకు పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఐసిడిఎస్ పిడి కృష్ణవేణికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగననకు పూర్తిగా ప్రభుత్వ ఉ పాధ్యాయులను ఉపయోగించుకోవాలని చెబుతున్నప్పటి కీ కిందిస్థాయి అధికారులు మాత్రం కొంతమంది అంగన్వాడీ టీచర్లకు కూడా సర్వేలో పాల్గొనాల్సిందేనని ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఉపయోగించుకోవాల్సి వస్తే పూర్తిగా అంగన్వాడి టీచర్లు అందర్నీ ఉపయోగించుకోవాలని అలాకాకుండా కొంతమందిని సర్వేలో పాల్గొనాలి చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఆయాలకు నేటి కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదని తక్షణమే ప్రభుత్వము ప్రకటించిన బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. గతంలో అంగన్వాడిల హక్కుల కోసం 24 రోజులు సమ్మె చేసిన సందర్భంగా నేటి ప్రభుత్వం సమ్మెకాలపు వేతనం చెల్లిస్తామని చెప్పినప్పటికీ నేటి కూడా అమలు కాలేదని అన్నారు. గ్యాస్ బిల్లులు, ఆరోగ్యలక్ష్మి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అంగన్వాడి సెంటర్ లకు సప్లై చేసే గుడ్లు, పప్పు నాణ్యమైనవి ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడమ సుమతమ్మ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో గ్యాస్ పొయ్యిలు పాతబడిపో యాయని సరిగా పనిచేయడం లేదని అన్ని సెంటర్లకు కొత్త స్టౌవ్ లు ప్రెషర్ కుక్కర్లు ఇవ్వాలని కోరడం జరిగింది.బిఎల్ఓ డ్యూటీ ల నుంచి అంగన్వాడీలకు మినహాయింపు ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో రాజకీయ నాయకుల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయని కావున టీచర్ల కు ఇతర పనులు చెప్పరాదని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధంగా అంగన్వాడి ల వేతనాలు పెంచాలని కోరారు.నూతన పిడి కృష్ణవేణికి అభినందనలు జిల్లా కు ఇటివల్ల నూతనంగా వచ్చిన పిడి కృష్ణవేణికి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ తరఫున శాలువా, బొకేతో సత్కరించడం జరిగింది.సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ఫీడి గారు పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హేల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శాంతకుమారి,స్వరాజ్యం,యాదమ్మ,ప్రసన్న,ఇందిరా, తెరిస్సా తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన మంచాల కాంగ్రెస్ పార్టీ నాయకులులి

- ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే ఎమ్మెల్యే రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి.
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** వివిధ సమస్యలపై తక్షణమే స్పందించె ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని తొర్రూర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు వివరించిన కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబాల బుగ్గ రాములు, మాధగోని జంగయ్య గౌడ్.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి, ఎలాంటి సమస్య ఎదురైనా నేనున్నాను అంటూ ధైర్యంచెప్పి వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్యే మల్ రెడ్డికి పార్టీ అధిష్టానం మంత్రి పదవి కేటాయిస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఇంకా ప్రజలకు మెరుగైన సేవలు చేసే అవకాశం ఉంటుందని నాయకులు అన్నారు.

# స్పెషల్ డీఎస్సీ జిల్లాలో 23 వ ర్యాంకు సాధించిన కొండమల్లేపల్లి జగతి స్వాతి



**శాసనసభ న్యూస్ కొండమల్లేపల్లి నవంబర్ 4 :** కొండమల్లేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన జాగటి పెంటయ్య అంజమ్మ దంపతుల కుమార్తె జగతి స్వాతి రీసెంట్ గా వెలువడిన స్పెషల్ డీఎస్సీ లో జిల్లా 23వ ర్యాంకు సాధించడం జరిగింది. ఈ డీఎస్సీ ఫలితాలు కోర్టు వివాదంలో ఉన్నందున ఆలస్యంగా వెలువడ్డాయి ఇట్టి ఫలితాలలో (ఎస్జీటీ పోస్ట్ ) దేవరకొండ గాంధీనగర్ ఎంపీపీ ఎస్కి ఎంపిక కావడం జరిగింది తన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులందరూ సంతోషం వ్యక్తపరిచారు

# గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యం

## - మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి




**ఇబ్రహీంపట్నం, శాసనసభ ప్రతినిధి నవంబర్ 4 :** ఉన్న ఊరు కన్నతల్లి ఎంత ముఖ్యమో గ్రామ ప్రజలు, గ్రామ అభివృద్ధి అంతే ముఖ్యమని, పదవి ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న మాజీసర్పంచ్ బూడిద రామ్ రెడ్డి. ఇబ్రహీంపట్నం మండలంలో ని ఉప్పరిగూడ గ్రామాన్ని గత ఐదు సంవత్సరాల నుంచి తన సొంత నిధులతో పాఠశాల భవనంతో పాటు గ్రామదేవతలైన ఆలయాలు నిర్మించి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మాజీ సర్పంచ్ భూడిదరామ్ రెడ్డి. ప్రస్తుతం ప్రత్యేక పాలనలో అభివృద్ధి పనులు నత్తనడక సాగుతుందని తన సొంత నిధులతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీని సుమారు 1,00,000 లక్ష రూపాయలతో నూతనంగా రిపేరు చేసి గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది. గ్రామప్రజలు మాజీ సర్పంచ్ గ్రామానికి తోడ్పాటును అందిస్తున్నందున బూడిద రాంరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడుగా నేర్లకంటి రవికుమార్ సాగర్



**చండూర్ నవంబర్ 4 శాసనసభ న్యూస్):** చండూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన నల్లగొండ జిల్లా సగర సంఘం ఎన్నికల్లో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు గా నేర్లకంటి రవికుమార్ సాగర్. ప్రధాన కార్యదర్శి గా బల్గురి కరుణాకర్ సాగర్. కోశాధికారిగా కోలుగూరి ప్రవీణ్ సాగర్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలోని వివిధ గ్రామాల సగరులు తమ ఓట్ల ద్వారా జిల్లా సగర సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్ మాట్లాడుతూ నాకు ఓటు వేసి నా జాతికి సేవ చేసే భాగ్యం కల్పించిన జిల్లా సగర బంధువులందరికి హృదయ పూర్వకంగా ధన్యవాదములు తెలియజేశారు. మన జాతి ఉద్ధరణకు అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో మన జాతిని వెలుగులోకి తీసుకురావడానికి మన జిల్లా నుండి బలంగా పోరాటం చేస్తానని, జిల్లా సగర బందువులకు ఆపదలో తోడుగా నిలుస్తామని తెలియజేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సాగర్,రాష్ట్ర గౌరవ సలహాదారు ఆర్.బి.ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు రూక సత్యనారాయణ సాగర్,రాష్ట్ర మహిళా నాయకురాలు కోలుగురి అమృతా సాగర్,రాష్ట్ర నాయకులు కళ్లెట్ల మారయ్య సాగర్,లక్ష్మణ్ సాగర్, రామకృష్ణ సాగర్,సుధాకర్ సాగర్,వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారుల తో పాటు భారీ ఎత్తున జిల్లా నలుమూలల నుండి సగరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** ఇబ్రహీంపట్నం వాహన తనిఖీలో భాగంగా సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఎస్సై చందర్ సింగ్ తన సిబ్బందితో అంబేద్కర్ చౌరస్తాలో తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనాల దొంగలు ఇద్దరు అనుమానాస్పదంగా కనిపిస్తే స్టేషన్ కు తీసుకువచ్చి విచారించగా భాగోతం బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్సర్ బైక్ నెంబర్ ఏపీ 01 ఏజీ 4211 గలదానిపై ఇబ్రహీంపట్నం వస్తుండగా వారిని ఆపి బండి కాగితాలు చూపించమని అడుగుతుండగా వారిద్దరూ పారిపోతుండటంతో చాకచక్యంగా వారిని పట్టుకుని అనుమానంతో పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారిని విచారించగా వారి పేర్లు మూల అజేందర్ అలియాస్ డింపు తండ్రి క్రీ.శే జంగయ్య 24 నివాసం రాజీవ్ గృహకల్ప బ్రాహ్మణపల్లి రోడ్డు తుర్కయంజాల్, సొంత గ్రామం అన్న బోయినపల్లి గ్రామం మాడుగుల మండలం రంగారెడ్డి జిల్ల. మరొక వ్యక్తి గుగులోతు అంజి తండ్రి రమేష్ 18 నివాసం రాజీవ్ గృహకల్ప డబుల్ బెడ్ రూమ్ బ్రాహ్మణపల్లి రోడ్డు తుర్కయంజాల్ రంగారెడ్డి జిల్ల. సొంత గ్రామం భాగ్యనగర్ తండా ఇల్లెందు ఖమ్మం జిల్ల. వీరిద్దరూ రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్నారు. ఆరు నెలల క్రితం పరిచయమై స్నేహితులుగా మారి వీరు మందు తాగటం సినిమాలు చూడటం సిగరెట్లు తాగటం వంటి జల్సాలకు అలవాటు పడి వారి జల్సాలకు డబ్బులు లేకపోవడంతో వారి ఇరువురు బైకుల దొంగతనం చేసి వాటిని అమ్మి సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించి జల్సాలు చేయాలని నిర్ణయించుకొని జూన్ చివరి వారంలో రాత్రి 11 గంటల సమయంలో నాదర్గుల్ దగ్గర ఆటో దిగి గణేష్ నగర్ కాలనీలో పల్సర్ బైక్, బైకు దొంగతనం కోసం తిరుగుతుండగా ఒక ఇంటి ముందు పార్కు చేసి ఉన్నటువంటి పల్సర్ బైక్ నెం ఎపి10ఏవై 9236, ఇబ్రహీంపట్నం కార్గో ఆఫీస్ కార్యాలయం ముందు ఒక పల్సర్ బైక్ ఎపి 01ఏ జి 4211, బిఎన్ రెడ్డి పంచాయతీ రాజ్ రోడ్డు లో ఒక ఇంటి ముందు తెలుపు రంగు ఆక్టివా టి ఎస్ ఈకె9071, తస్కరించి రాజీవ్ గృహకల్ప గుగులోతు అంజి వాళ్ళ ఇంట్లో దాచి పెడుతున్నారు. సెప్టెంబర్ నెలలో గుర్రంగూడ కు చెందిన తన దోస్తు అజయ్ ఇద్దరు కలిసి అబ్దుల్లాపూర్మెట్ కు ఆటోలో వెళ్లి లష్కర్ గుడా రోడ్డులో ఒక ఇంటి ముందున్న పల్సర్ బైకు టి ఎస్26 జి 343, దొంగిలించి అజయ్ తన సొంతానికి వాడుకుంటుండగా అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. అక్టోబర్లో అజేందర్,అంజి ఇద్దరు కలిసి హస్తినాపురం టీచర్స్ కాలనీలో ఒక ఇంటిముందు నిలిపిన బజాజ్ పల్సర్ ఎం ఎస్ 125 టి ఎస్ 09 జె ఆర్ 7531,వాహనాన్ని దొంగిలించి గుగులోతు అంజి ఇంట్లో దాచి పెట్టారు. పై నేరం చేసిన పద్దెనిమిది రోజుల తర్వాత అక్టోబర్ 4వ వారంలో మూల అజేందర్, గుగులోతు అంజి ఇద్దరూ కలిసి మరొక బైకు దొంగతనం చేద్దామని వనస్థలిపురంలో ఆటో దిగి ఎన్జీవోస్ కాలనీలో తిరుగుచుండగా రాత్రి 12:30 సమయంలో ఒక ఇంటి ముందు బ్లాక్ కలర్ యాక్టివా బేరింగ్ నెంబర్ టీఎస్ 09 ఈకె 9504 గల వాహనాన్ని దొంగిలించి మరొక దొంగతనం కోసం సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఇబ్రహీంపట్నం చిక్కి కటకటాల పాలయ్యారు. ఆదిభట్ల పోలీస్టేషన్ లో పల్సర్ బైకు,మీర్పేట్ పోలీస్ స్టేషన్లో యాక్టివా, బజాజ్ పల్సర్, వనస్థలిపురం చెందిన యాక్టివా ఇబ్రహీంపట్నంలోని పల్సర్ బైకు తదిత ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

# ధర్మ యుద్ధం సభకు తరలిన చింతపల్లి ఎం ఆర్ పి ఎస్ నాయకులు





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** నల్గొండ లో సోమవారం జరిగిన మాదిగల ధర్మయుద్ధ సభకు ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం నాడు చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ హోదాలు కలిగిన ఎమ్మార్పీఎస్ నాయకులు చింతపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలకు ద్రోహం చేస్తున్న ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు మాసని పెద్దయ్య, జిల్లా కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ, ఎంఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఆరేకంటి యాదగిరి, ఎం ఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు నల్ల శ్రీకాంత్, ఎం ఆర్ పి ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు కొడిదుటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య, కార్యదర్శి ఎర్ర కిరణ్,కోడిదుటి జంగయ్య, దొంకు శంకర్, వూరే భాస్కర్ చింతపల్లి గ్రామశాఖ అధ్యక్షులు, హరిజనాపురం అధ్యక్షులు భూషిపాక శ్రీను, ముస్కు శ్రీను, కొడిదుటి శంకర్, గణేష్, ఎర్ర రాజశేఖర్, ఎర్ర వెంకటయ్య,వివిధ గ్రామాల ప్రజలు భారీగా తరలి వెళ్లారు.

# విద్యార్థి మిస్ అయ్యాడని, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 4 :** మూడవత్ శంకర్ తండ్రి చందు వయసు 35 సంవత్సరాలు వృత్తి కూరగాయల వ్యాపారం నివాసం బాలాజీ నగర్ కాలనీ మల్లాపూర్ గ్రామం బాలాపూర్. శంకర్ కొడుకు మూడవత్ సందీప్, వయసు 16 సంవత్సరాలు శ్రీ చైతన్య రెసిడెన్షియల్ స్కూల్ ఆదిభట్ల నందు పదవతరగతి చదువుతున్నాడు. ఇతను దీపావళి సెలవులకి ఇంటికి వచ్చి తిరిగి 3 తేదీ ఆదివారం రోజున బాలాపూర్ ఇంటి నుండి స్కూల్ వెళుతున్నానని బయలుదేరి అదే రోజు రాత్రి 9 గంటలకు స్కూల్ కి చేరానని, ఫోన్ చేసి తల్లిదండ్రులకు చెప్పాడు. కానీ మరుసటి రోజే స్కూలు యాజమాన్యం, మీ అబ్బాయి సందీప్ ని ఇంకా స్కూల్ కి పంపించరా అనడంతో, అనుమానం వచ్చి మూడావత్ శంకర్ తల్లిదండ్రులు స్కూల్ కి వచ్చి కనుక్కోగా, వాళ్ళ అబ్బాయి సందీప్ స్కూల్ బయటినుండి స్కూల్ లో పనిచేసే క్యాంటీన్ వ్యక్తి ఫోన్ నుం డి కాల్ చేసి, ఎక్కడికి వెళ్ళాడో తెలియలేదని తెలుసుకున్నారు. ఈవిషయంపై తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానన్నారు.



విద్యార్థి సందీప్ ఫోటో